# ఆఫ్రికా ఖండం

1. ఆఫ్రికా ఖండం ఉనికి?

జ. (37°-30' ఉత్తర అక్షాంశం నుంచి 35° దక్షిణ అక్షాంశం వరకు, 24° పశ్చిమ రేఖాంశం నుంచి 58° తూర్పు రేఖాంశం వరకు)

2. ఆఫ్రికా ఖండం విస్తీర్ణం?

జ. 30.33 మిలియన్ల చదరపు కిలోమీటర్లు

3. ఆఫ్రికా ఖండంలో విస్తీర్ణం దృష్ట్యా పెద్ద దేశం?

జ. సుడాన్

4. ఆఫ్రికా ఖండంలో ఎత్తైన ప్రాంతం?

జ. కిలిమంజారో (టాంజేనియా)

5. ఆఫ్రికా ఖండంలో లోతైన ప్రాంతం?

జ. అశాల్ (జిబౌటి)

6. నైలునది వరప్రసాదం అని ఏ దేశాన్ని పిలుస్తారు?

జ. ఈజిప్టు

7. ప్రపంచంలో అతిపెద్ద ఎడారి?

జ. సహారా

8. ప్రపంచ భూభాగంలో ఆఫ్రికా ఖండం భూభాగం ఎన్నవ వంతు?

జ. 1/5వ వంతు

9. ఆఫ్రికా ఖండం సరిహద్దులు?

జ. తూర్పు – ఎర్ర సముద్రం, ఏడెన్ సింధుశాఖ, హిందూ మహాసముద్రం
పశ్చిమం – అట్లాంటిక్ మహాసముద్రం
ఉత్తరం – మధ్యదరా సముద్రం
దక్షిణం – దక్షిణ మహాసముద్రం (అంటార్కిటిక్ మహాసముద్రం)

10. ఆఫ్రికా ఖండాన్ని చీకటి ఖండమని ఎందుకంటారు?

జ. ఈ ఖండం గురించి 19వ శతాబ్దం చివరి వరకు ఐరోపా వాసులకు తెలియదు

11. ఐరోపా వారు మొదట ఆఫ్రికాకు రావడానికి కారణం?

జ. నీగ్రో బానిసల కోసం

12. మధ్య ఆఫ్రికాను అన్వేషించింది?

జ. బ్రిటన్‌కు చెందిన లివింగ్‌స్టన్

13. కాంగోను కనుగొన్నది?

జ. కామెరాన్

14. తూర్పు ఆఫ్రికాను అన్వేషించింది?

జ. స్టాన్లీ (బెల్జియం రాజు రెండో లియోపోల్డ్ పంపించాడు)

15. ఆఫ్రికా ఖండంలోని 'డ్రాకెన్స్‌బర్గ్' పర్వతాలు ఏ రకానికి చెందినవి?

జ. ఖండ పర్వతాలు

16. ఆఫ్రికా ఖండంలోని ముడుత పర్వతాలు?

జ. అట్లాస్ పర్వతాలు

17. ఆఫ్రికాలో ప్రవహించే ముఖ్యమైన నదులు?

జ. నైలు, నైగర్, కాంగో, జాంబెజి, లింపోపో, ఆరెంజి

18. ప్రపంచంలోనే అతి పొడవైన నది?

జ. నైలు నది

19. నైలు నది ఎక్కడ ప్రారంభమవుతుంది?

జ. విక్టోరియా సరస్సు

20. విక్టోరియా జలపాతం ఏ నదిపై ఉంది?

జ. జాంబెజీ

21. ఈజిప్టు దేశం ఏ నది వరప్రసాదం?

జ. నైలునది

22. ఆఫ్రికా ఖండంలోని ముఖ్యమైన సరస్సులు?

జ. న్యాసా, విక్టోరియా, చాడ్, గామి

23. ఆఫ్రికాలోని సరస్సుల్లో ఉప్పునీటి సరస్సులు?

జ. చాడ్, గామి

24. ఆఫ్రికా ఖండపు నైరుతి ప్రాంతంలో విస్తరించి ఉన్న ఎడారి?

జ. కలహారి

25. ఆఫ్రికా ఖండపు ఉత్తర, దక్షిణ చివర్ల మధ్య దూరం?

జ. 8000 కి.మీ.

26. ఆఫ్రికా ఖండపు తూర్పు, పడమరల మధ్య దూరం?

జ. 7400 కి.మీ.

27. ప్రధాన అక్షాంశాలైన భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకరరేఖలు పోతున్న ఏకైక ఖండం?

జ. ఆఫ్రికా

28. మే నెల నుంచి అక్టోబర్ నెల వరకు దక్షిణార్ధ గోళంలో ఏ కాలం?

జ. చలికాలం

29. శీతాకాలం పొడిగా ఉండి, వేసవికాలం వర్షాలు కురవడం ఏ శీతోష్ణస్థితి లక్షణం?

జ. సుడాన్ రకపు శీతోష్ణస్థితి

30. ఆఫ్రికా ఖండంలో మధ్యదరా శీతోష్ణస్థితి కలిగిన దేశాలు?

జ. ట్యునీషియా, అల్జీరియా, మొరాకో

31. ఆఫ్రికాలో విశాల పత్రాలు ఉన్న సతత హరిత అరణ్యాలు ఏ ప్రాంతాల్లో పెరుగుతాయి?

జ. భూమధ్యరేఖా ప్రాంతం

32. 'ఆలివ్ వృక్షాలు' ఏ శీతోష్ణస్థితి ఉన్న ప్రాంతాల్లో పెరుగుతాయి?

జ. మధ్యధరా శీతోష్ణస్థితి

33. క్రీ.శ. 2004 జనాభా లెక్కల ప్రకారం ఆఫ్రికా ఖండపు జనాభా?

జ. 1885 మిలియన్లు

34. ఆఫ్రికా జనాభా ప్రపంచ జనాభాలో ఎంత శాతం?

జ. 13 శాతం

35. ఆఫ్రికా ఖండపు జనసాంద్రత?

జ. 65

36. ఆఫ్రికా ఆటవిక జాతులు?

జ.

| నివాస ప్రాంతం | | జాతి పేరు |
|---|---|---|
| కాంగోనది హరివాణం | – | పిగ్మీలు |

SAKSHI

| | | |
|---|---|---|
| సహారా ఎడారి | – | బిడౌన్లు |
| కలహారి ఎడారి | – | బుష్‌మెన్‌లు, హట్టెన్‌టాట్లు |
| తూర్పు ఆఫ్రికా | – | మసాయ్ |
| సహారా ఉత్తర భాగం | – | సెమైట్లు |
| సుడాన్, పశ్చిమ ఆఫ్రికా | – | హామైట్లు |

37. ఆఫ్రికా ప్రజలు ముఖ్యంగా ఏ వర్గానికి చెందినవారు?
జ. నీగ్రోయిడ్, కాకసాయిడ్

38. ఆఫ్రికా ప్రజల మరణానికి కారణమవుతున్న విషపూరితమైన ఈగ?
జ. సేసే ఈగ

39. ఆఫ్రికాను ఆసియా ఖండంతో కలుపుతున్న భూభాగం?
జ. సినాయి ద్వీపకల్పం

40. సూయజ్ కాలువను ఏ భూభాగం మీదుగా తవ్వారు?
జ. సినాయి ద్వీపకల్పం

41. నైజీరియా సంపన్న దేశం కావడానికి కారణం?
జ. పెట్రోలియం

42. 'జైర్'ను పూర్వం ఏమని పిలిచేవారు?
జ. బెల్జియన్ కాంగో

43. ఆభరణాలకు పనికివచ్చే వజ్రాలు ఎక్కడ లభిస్తున్నాయి?
జ. కింబర్లి

44. నైజీరియా రాజధాని?
జ. లాగోస్

45. ప్రాచీన ఈజిప్టు రాజుల సమాధులు ఏ ఆకారంలో నిర్మించారు?
జ. పిరమిడ్

46. 'స్ఫినిక్స్' అంటే?
జ. మనిషి తల, సింహం శరీరంతో ఉన్న ఒక బొమ్మ

47. విక్టోరియా జలపాతం ఎత్తు, వెడల్పులు?
జ. ఎత్తు–108 మీ., వెడల్పు–1.74 మీ.

48. విక్టోరియా జలపాతం సందర్శించడానికి, అక్కడి అందాలను ఆస్వాదించడానికి అనువైన కాలం?

జ. మార్చి నుంచి మే నెల

49. దక్షిణాఫ్రికా రెండో రాజధాని?

జ. కేప్‌టౌన్

50. 'టేబుల్ మౌంటెన్' (ఇసుక రాతి ఫలకం) ఏ నగరంలో ఉంది?

జ. కేప్‌టౌన్

51. 'లవంగాల దీవి' అని దేనికి పేరు?

జ. జింజిబార్

52. 'జింజిబార్' ఎక్కడ ఉంది?

జ. టాంజానియా

53. టాంజానియా రాజధాని?

జ. దారెస్సలాం

54. జింబాబ్వే రాజధాని?

జ. హరారే

55. ఈజిప్టులోని పిరమిడ్లు దేన్ని సూచిస్తాయి?

జ. రాజుల సమాధులు

56. పిరమిడ్లలో భద్రపర్చిన శవాలను ఏమని పిలిచేవారు?

జ. మమ్మీ

57. హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్కియాలాజికల్ మ్యూజియంలోని 'మమ్మీ' ఎన్ని సంవత్సరాల క్రితం నాటిది?

జ. క్రీ.పూ. 2500

58. హైదరాబాద్‌లోని మమ్మీ ఎవరిది?

జ. ఈజిప్టు రాజు VI ఫోరోస్ కుమార్తెది

59. ఈ మమ్మీని ఎప్పుడు హైదరాబాద్‌కు తీసుకువచ్చారు?

జ. క్రీ.శ. 1920

60. దీన్ని హైదరాబాద్‌కు తీసుకువచ్చింది?

జ. నవాబ్ నజీర్ సాలార్‌జంగ్



SAKSHI

61. కలహారి ఎడారిలో ప్రజల ప్రధాన వృత్తి?

జ. వేట

62. ఆఫ్రికాలో బంగారు నిక్షేపాలకు ప్రసిద్ధి చెందిన జొహెన్స్‌బర్గ్ ఏ దేశంలో ఉంది?

జ. దక్షిణాఫ్రికా

63. దక్షిణాఫ్రికాలో వజ్రాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం?

జ. కింబర్లె

64. ఆఫ్రికాలోని ప్రధాన దేశాలు – రాజధానులు.

జ.

| | దేశం | రాజధాని | | దేశం | రాజధాని |
|---|---|---|---|---|---|
| 1. | మొరాకో | – రాబాట్ | 2. | అల్జీరియా | – అల్జీర్స్ |
| 3. | టునీషియా | – టునిస్ | 4. | లిబియా | – ట్రిపోలి |
| 5. | ఈజిప్టు | – కైరో | 6. | గినియా | – కొనాక్రి |
| 7. | ఐవరీకోస్ట్ | – అబిడ్‌డన్ | 8. | ఘనా | – అక్రా |
| 9. | సుడాన్ | – కార్టూమ్ | 10. | ఇథియోపియా | – ఆడిస్ ఆబాబా |
| 11. | నైజీరియా | – లాగోస్ | 12. | కామరూన్ | – యావుండే |
| 13. | కాంగో | – బ్రజ్జావిల్లే | 14. | ఉగాండా | – కంపాలా |
| 15. | కెన్యా | – నైరోబి | 16. | సోమాలియా | – మొగదిషు |
| 17. | టాంజేనియా | – దారెస్సలాం | 18. | అంగోలా | – లావుం |
| 19. | జాంబియా | – లుసాకా | 20. | జింబాబ్వే | – హరారే |
| 21. | దక్షిణాఫ్రికా | – ప్రిటోరియా | 22. | మడగాస్కర్ | – అటావా నారిస్ |
| 23. | సెనెగల్ | – డాకర్ | 24. | జైర్ | – కిన్షావా |
| 25. | స్వాజిలాండ్ | – ఒబానే | | | |

SAKSHI